

## విస్తరిస్తున్న నగరానికి తగ్గట్టుగా సౌకర్యాల కల్పన

–మూడోసారీ గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు

–ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

..7లో



# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 23 | అక్టోబర్ | 2023 | పేజీలు : 12

# పోలీసుల త్యాగం అజరామరం



–అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

–కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో) :** పోలీస్ అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల



స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 2లో..



– అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

– ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21 (మనంప్రతినిధి):** దేశ ప్రజల రక్షణ కోసం పోలీసులు చేసే త్యాగం వెల కట్టలేనిదని,ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పిలుపునిచ్చారు.శనివారం పోలీస్ అమరవీరుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం 'పోలీస్ ఫ్లాగ్ డే' సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో అమరవీరుల స్మారక స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా జిల్లా ఎస్పీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఈ సంవత్సరం కాలంలో దేశవ్యాపంగా అమరులైన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ టి సాయి మనోహర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 1959 అక్టోబరు 21న పంజాబ్ కు చెందిన 21మంది ఐటిబీపి పోలీసులు సరిహద్దుల్లో



చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా విధులు నిర్వర్తిస్తూాడగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూ బాగాన్ని ఆక్రమించెందుకు ప్రయత్నించడంతో హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడరని, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. హాట్ స్ప్రింగ్ 2లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్ కౌంటర్...

### ఇద్దరు మావోయిస్టుల మృతి...

### అడవిని జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు...

**చర్ల, అక్టోబర్ 21( మనం న్యూస్ ):** ఛత్తీస్ ఘడ్,కాంకేర్ జిల్లా కోయిల్ బెడా పోలీస్ స్టేషన్ పరిధిలోని.. కెసోకోడి.. గోమ్ గ్రామాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా బలగాలు, బి ఎస్ ఎఫ్,డి ఆర్ జి,బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా అడవిలో కూంబింగ్ జరుపుతున్న నేపథ్యంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో గుర్తు తెలియని ఇద్దరు మావోయిస్టులు మృతి చెందడంతో..మృతదేహాలను జిల్లా కేంద్రమైన కాంకేర్ కు తరలించారు.ఘటనా స్థలంలో ఒక రైఫిల్, ఒక లోడెడ్ గన్,పేలుడు పదార్థాలు, రోజువారీ ఉపయోగించే సామాన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.





### మావోయిస్టుల చేతిలో బిజెపి నేత హతం

ఛత్తీస్ ఘడ్ లోని,రాజ్ నంద్ గావ్ జిల్లా, సర్కెడా గ్రామంలో శుక్రవారం రాత్రి బిజెపి నేత బిర్జు తారామ్ ను తన ఇంటిలోనే మావోయిస్టులు దారుణంగా కాల్చి హత మార్చారు. ఛత్తీస్ ఘడ్ లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిజెపి నేత హత్య సంచలనం కలిగించింది. దీంతో ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి.



## గారెలు వేసిన సండ్ర

### ఓటర్లను ఆకట్టుకున్న వినూత్న ప్రచారం

**సత్తుపల్లి, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎంఎల్ఏ సండ్ర గారెలు వేశారు. సత్తుపల్లి పట్టణ పరిధిలోని సిద్ధారం రోడ్డు నుంచి స్థానిక రింగ్ సెంటర్ మీదుగా వేంసూర్ రోడ్డు చివరి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందు లో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తోపుడు బండి పై గారెలు వేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. అనంతరం సోడా బండి వద్దకు వెళ్లి నిమ్మ సోడా తయారుచేసి తన స్వహస్తాలతో కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా మరోసారి తనను ఆశీర్వదించాలని కారు గుర్తుపై ఓటేయాలని,





బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పలువురు వార్డు కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సండ్ర అభిమానులు పాల్గొన్నారు.

# గనుల వద్ద రాజకీయ పార్టీలు సభలు జరుపరాదు

## బతుకమ్మ సంబురాలు ఫ్యామిలీ డే వేడుకలను విజయవంతం చేయాలి

## – కార్మికులకు కార్మికుల కుటుంబాలకు పిలుపునిచ్చిన జి. యం జాన్ ఆనంద్



**ఇల్లందు, అక్టోబర్ 21 (మనం న్యూస్)**: ఎన్నికల నేపథ్యంలో సింగరేణి బొగ్గు గనుల వద్ద, డిపార్ట్మెంట్ల వద్ద రాజకీయ పార్టీలు ఎటువంటి ద్వార సమావేశాలు/ఎన్నికల సమావేశాలు/ప్రచారం నిర్వహించకూడదని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ను జారీ చేసిందని ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ నాయకులు ఉద్యోగులు ఎవరైనా సింగరేణి యాజమాన్యం ఆదేశాలు ధిక్కరించి మీటింగ్ నిర్వహిస్తే అట్టి విషయాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఒకవేళ ఉద్యోగులు పై ఆదేశాలను దిక్కరించి సమావేశాల్లో పాల్గొంటే దమాషా పద్ధతిన వేతనాలను చెల్లించడమే కాకుండా, సంస్థ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం అట్టివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**బతుకమ్మ సంబురాలు ఫ్యామిలీ డే వేడుకలను విజయవంతం చేయాలి**

ఇల్లందు సింగరేణి సంస్థ ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మతో పాటు ఫ్యామిలీ డే వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇల్లందు ఏరియా జి.యం జాన్ ఆనంద్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 న సింగరేణి పాఠశాల మైదానం, జెకే కాలనీ నందు సాయంత్రం 6 గంటల నుండి బతుకమ్మ సంబరాలు ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించబడునని ఉత్తమ బతుకమ్మ విజేతలకు బహుమతి ప్రధానం చేయబడునని, కావున సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# కొత్తగూడెం టికెట్ ఎడవల్లి కృష్ణ కి ఇవ్వాలి

## – బి.బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య : ఏఐసిసి ,పిసిసి కి ఏకగ్రీవంగా తీర్మానాలతో వినతి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21 (మనంప్రతినిధి)**: కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ ఎడవల్లి కృష్ణకే ఇవ్వాలని బి.బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య, అన్ని మండలాల అద్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం రైటర్ బస్తిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎ,బి.బ్లాక్ అద్యక్షులు మరియు కొత్తగూడెం పట్టణ,మండల మరియు అనుబంధ సంఘాల అద్యక్షులు మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచు కోట,కాంగ్రెస్ పార్టీని తన భుజాలపై వేసుకుని ఏఐసిసి,పిసిసి అదేశానుసారం, తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించిన నేత, కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో జీవం పోసి ముందుకు నడిపించిన నాయకుడు ఎడవెల్లి కృష్ణ అని పేర్కొన్నారు. ఇక్కడ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఎడవల్లి పార్టీ కోసం చేసిన సేవలు దృష్టిలో పెట్టుకొని టికెట్ ఇవ్వాలని,టికెట్ పొందే అర్హత కేవలం ఎడవల్లి కి మాత్రమే ఉందని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ కి కాదు అని సిపిఐ కి ఇస్తే ఓటమి చవి చూడటం తప్ప ఇంకొకటి ఉండదని పేర్కొన్నారు. గెలువని పార్టీకి టికెట్ ఇచ్చి ఇబ్బంది



పడకూడదునీ కొత్తగూడెం నియోజకవర్గం ఏ,బి బ్లాక్ అద్యక్షులు పట్టణ,మండల అద్యక్షులు,అనుబంధ సంఘాల అద్యక్షులు అందరూ ఎకగ్రివంగా తీర్మానం చేసి ఏఐసిసి,పిసిసి కి ఫ్యాక్స్ ద్వారా పంపి నట్లు తలెఇపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, ఏబ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల బీసీ సెల్ అద్యక్షులు చారి మరియు అన్నీ అనుబంధ సంఘాల అద్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసించండి

**ఇల్లందు అక్టోబర్ 21 (మనం న్యూస్)**: ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో శనివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరరావు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి లు మాట్లాడుతూపాలస్తీనా (గాజా)పై ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్ర ఇల్లెందు పార్టీ కార్యాలయంలో నల్ల జెండాలతో నిరసనతెలిపినట్లుర్కొన్నారు. గాజాలో హాస్పిటల్స్,విద్యాలయాలపై బాంబులు వేసి వేలాది మంది పౌరులను, చిన్నపిల్లలను కూడా చూడకుండా చంపిందని అన్నారు. ఇది అత్యంత దుర్గా దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, బొగ్గారపు సంగయ్య, నాయకులు గూళ్ల సదయ్య, తేజవత్ లాలు, ఎల్.ధనుంజయ,డి. నూనెశ్వరరావు,నవీన్, రాజు,అనిల్,శ్రీను పాల్గొన్నారు.

ఇల్లందు మండలం మాణిక్యరం ఎల్లాపురంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఇల్లెందు మండల నాయకులు, మాణిక్యం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ మాట్లాడుతూ పాలస్తీనా గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని నిరసించాలని తెలిపారు. శాంతికై పాలస్తీనా ఇజ్రాయిల్ దేశాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్



**మధిర, అక్టోబర్ 21 ( మనం న్యూస్)**: మధిర పట్టణ పరిధిలో బంజారా కాలనీలో దసర పండుగ సందర్భం గా ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొని పాల్గొన్న జడ్పీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు. కమిటీ వారిచే ఏర్పాటు చేయబడిన అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి కాలనీవాసులకు దసరా శుభాకాంక్షలను లింగాల కమల్రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు , కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మధిర అక్టోబర్ 21 (మనం న్యూస్)**: మధిర డిపో నందు ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ దేవదానం పర్యవేక్షణలో మహిళా ఉద్యోగులు ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రఘుబాబు, సూపర్ వైజర్స్ మరియు వెంకన్న, అరుణ కుమారి, జె. పద్మావతి , ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగం అజరామరం

(మొదటి పేజీ తరువాయి)

అంటే వేడి నీటి బుగ్గ అని అర్థం కాని భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపు దిద్దుకుంని, ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఇలా ప్రతి సంవత్సరం ఎంతోమంది పోలీసు అమరుల ప్రాణ త్యాగ ఫలితమే నేడు సమాజం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నామని అలాంటి వారి త్యాగాలను స్మరించుకోవడం కోసం ప్రతి సంవత్సరం సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ప్రాణ త్యాగం చేసిన 189 మందిని స్మరిస్తూ వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు.తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి విచ్ఛిన్నకర శక్తులు, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులను అరికట్టి ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి అమరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజాసేవకు అందరూ పునరంకితం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ ,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రాఘవేందర్ రావు,ఇల్లందు డిఎస్పీ రమణ మూర్తి, డీసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామీ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య ఆర్ఐలు రవి, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వర రావు మరియు ఇతర సిఐలు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

189 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ లాఆర్డర్ కేఆర్ కె. ప్రసాద్ రావు చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించే సమయంలో, తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక విధులు నిర్వర్తిస్తున్నారని, తీవ్రవాదం, ఉగ్రవాదం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాల్లో ఎంతో మంది పోలీసులు ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వర్తిస్తున్నారంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితమేనని అన్నారు. నక్సలైట్ ప్రభావితమైన ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గతంలో పోలీస్ సిబ్బంది పోలీస్ వాహనాలలో తిరిగే పరిస్థితి వుండేది కాదని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి తీవ్రవాద కార్యకాలాపాలను అదుపు చేయగలిగారని అన్నారు. అలాంటి సందర్భంలో కూడా పోలీసు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు వున్నాయని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిస్పక్షపాతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. కరోనా వైరస్ మహమ్మారి సంక్షోబం తలెత్తిన తొలి రోజుల్లో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, పోలీసు బలగాలు కీలకపాత్ర పోషించారని, లాక్ డౌన్ నిబంధనల అమలులో పోలీసు బలగాలు ప్రముఖ పాత్ర పోషించాయని అన్నారు. రానున్న ఎన్నికలలో సైతం స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో నిస్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా వుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ, 1959 అక్టోబరు 21న పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడి పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారని, అనాటి నుండి దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలం ఎదురుచూస్తున్న ఖమ్మం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ చొరవతో 22 మంది కుటుంబ సభ్యులకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25, 27 తేదీల్లో సైకిల్ ర్యాలీ, 26వ రక్తదాన శిబిరం, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 న ఆన్లైన్ ఓపెన్ హౌస్, విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్లు మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పాషా కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ చేయూత ఫండ్ నుండి లక్ష రూపాయల చెక్కు ను కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, బస్వారెడ్డి, రహెమాన్, ప్రసన్న కుమార్, కృపాకర్, రవి, సారంగపాణి, శివరామయ్య, సాంబరాజు నర్సయ్య , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను శాసించేది సిపిఐనే..

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్

**చర్ల, అక్టోబర్ 21 ( మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో ఏ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవాలన్నా సిపిఐ పార్టీనే కీలకమని,సిపిఐ పార్టీ ఏపార్టీకి మద్దతు తెలిపితే ఆ పార్టీ నే గెలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. చర్ల మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం మండల కార్యవర్గ సమావేశం కార్యదర్శి నూప పోతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నామని సిపిఐ పార్టీ క్యాడర్ కి, పై నాయకత్వం నిర్ణయమే శిరోధార్యం అని అన్నారు. గెలుపు ఓటములను శాసించే శక్తి సిపిఐ కె ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపులో సిపిఐ పార్టీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని పొత్తు ధర్మాన్ని పాటించి గెలుపుకి కృషి చేయాలని అన్నారు. అవకాశవాద పార్టీలను ఓడించాలని. ప్రజలకు మంచి చేసే నాయకున్ని అభ్యర్థిని ఎమ్మెల్యేగా ఎన్నుకోని గెలిపించాల్సిందిగా కోరారు.కాంగ్రెస్ పార్టీ తో చర్చలు జరుగుతున్నాయని సిపిఐ బలపరచు అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, దేవరపల్లి మాజీ ఎంపీటీసీ తెల్లం



లక్ష్మీనారాయణ, దేవరపల్లి సర్పంచ్ కారం సమ్మయ్య, పెద్ద మెడిసిలేరు ఎంపీటీసీ పాలంచ రామారావు, కలివేరు సర్పంచ్ శ్యామల పద్మ తదితరులు పాల్గొన్నారు

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

## ఎమ్మార్పీఎస్ యం.యస్.పి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పగిడికత్తుల ఈదయ్య

**కల్లూరు, అక్టోబర్ 21(మనం న్యూస్):** నవంబర్ 7న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జి పగిడికత్తుల ఈదయ్య కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంచపోగు సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప రథయాత్ర అక్టోబర్ 26 కు ఖమ్మం చేరుకుంటుందని అన్నారు. మండల కేంద్రంల్లో, గ్రామాల్లో ఇంచార్జ్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రకటించామన్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా మాదిగలకు ఒరిగిందేమీ లేదని, ప్రతి ఒక్కరూ మాదిగలను మోసం చేసిన వాళ్లేనని అన్నారు. మందకృష్ణ పోరాటానికి మద్దతుగా నవంబర్ 7న జరిగే విశ్వరూపం



మహాసభకు లక్షలాదిమందిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఇన్చార్జి గొల్లమందల ముత్తారావు, వేంసూరు ఇంచార్జ్ జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, పెనుబల్లి ఇన్చార్జ్ కోట ప్రసాద్, కల్లూరు ఇంచార్జ్ దారెల్లి వెంకటేశ్వర్లు, కల్లూరు ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు నల్లగట్ల కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, బొల్లెపోగు కృష్ణ, గొల్లమందల రాఘవులు, ఇనపనూరి వెంకటి, ఖమ్మంపాటి వెంకటి, ఖమ్మం పాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటి,యంగల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ లక్ష్మణ్, రాయల సుందర్ రావు, సూరన్న, కనకపుడి రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమాపై ప్రజలకు అవగాహన కల్పించండి

## సత్తుపల్లి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామచంద్ర

**కల్లూరు, అక్టోబర్ 21(మనం న్యూస్):** అర్ధాంతర మరణాలతో సామాన్యుల కుటుంబాలు చిన్నాభిన్నమైపోతున్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి జీవితానికి గ్యారెంటీ లేకుండా పోయిందని,ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో మనిషి మనుగడ కొనసాగుతుందని, అటువంటి కుటుంబాలకు జీవిత బీమా ధీమా కలిగించే విధంగా ఉండాలని సత్తుపల్లి ఇన్సూరెన్స్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామచంద్ర అన్నారు. నూతన ఏజెంట్ల కోసం ఎల్ఐసి సంస్థ నిర్వహించిన అర్హత పరీక్షల్లో మండలానికి చెందిన చెవుల నరేష్ అర్హత పొందడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు. ఏజెంట్ గా అర్హత సాధించి, అభినందించిన రోజే ఏడు లక్షల పాలసీ సంస్థకు అందించడంతో సత్తుపల్లి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామచంద్ర, ఎల్ఐసి సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ జీవిత బీమాపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా ఆవశ్యకతను వివరించాలని కోరారు. ఎల్ఐసి ఏజెంట్ గా నీ కెరీర్ ను చక్కదిద్దుకుంటూ నీ జీవితం ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో



సత్తుపల్లి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రాజానాయక్, డెవలప్మెంట్ ఆఫీసర్ బొమ్మకంటి రామకృష్ణ, ఎల్ఐసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గేటు కారేపల్లి లో కన్నుల పండుగ బతుకమ్మ వేడుకలు

**కారేపల్లిరూరల్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కనుల పండుగ బతుకమ్మ వేడుకలు జరిగాయి. గ్రామ సర్పంచ్ భూక్య కల్పన ఆధ్వర్యంలో మహిళలు కూడలిలో ఒక వద్దకు చేరి బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి ఆటలు ఆడుతూ భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను కొలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్పన మాట్లాడుతూ గ్రామాలలో మహిళలందరూ ఒక వద్దకు చేరి ఇలా బతుకమ్మ ఆడడం వలన రాబోయే తరాలకు సంస్కృతి సాంప్రదాయాల పట్ల మరింత గౌరవాన్ని పెంపొందించినవారు అవుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే బతుకమ్మకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు దక్కిందని అన్నారు. బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేయడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి మరొకసారి తెలుస్తుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇలానే సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించే విధంగా ప్రజలందరూ ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**బూర్గంపహాడ్, అక్టోబర్ 21 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలో గల మొరంపల్లి బంజర్ గ్రామం లో నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ టోర్నమెంట్ కి గ్రామస్తులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత రామకొండారెడ్డి దంపతులు టోర్నమెంట్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవితం పట్ల క్రీడలు ఎంతో అవసరమని క్రీడల్లో పాల్గొనే వారు మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా వుంటారని అందుకే క్రీడారంగాల్లో యువత ముందంజగా పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పినపాక నియోజకవర్గం పరిశీలకులు మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కైపు కనేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కైపు సుబ్బరామిరెడ్డి, పేరం రామిరెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, మూల బాల్రెడ్డి. కురుకుంట్ల చిన్నపరెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, గడ్డం సతీష్,కైపు నాగిరెడ్డి,గాద నర్సిరెడ్డి, సెనగ అప్పారావు, పొందు చిట్టిబాబు,మూల చిన్నది రెడ్డి గారు స్థానిక గ్రామ పెద్దలు క్రీడాకారులు క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం బైక్ ర్యాలీ



**ములకలపల్లి, అక్టోబర్ 21(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎవరికీ టికెట్ వచ్చినా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి నీ గెలిపించడమే ల క్ష్యంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ములకలపల్లి మండలం లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొరంపల్లి చెన్నారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ జహీర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ములకలపల్లి మండలం లో ఉన్నటువంటి యువత అందరిని కలుపుకొని నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే అభ్యర్థు ఎవరికీ కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చినా గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ములకలపల్లి మండలంతో ప్రారంభం అయిన ఈ కార్యక్రమం ముందు ముందు రాబోయే రోజుల్లో మిగతా నాలుగు మండలాలలో కూడా యువతనీ అందరిని కలుపుకొని నియోజకవర్గం స్థాయిలో అన్ని మండలాలలో యువత అంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో ములకలపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి విగ్రహాల వద్ద కమల్ రాజు ప్రత్యేక పూజలు

**బోనకల్, అక్టోబర్ 21(మనం న్యూస్):** బోనకల్ మండలం ఆళ్లపాడు, నారాయణపురం చింతకాని మండలం నాగులవంచ, గ్రామాలలో ఏర్పాటు చేసిన



కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# అభాగ్యులకు సేవలు అందించడం అభినందనీయం

.. సీనియర్ సివిల్ జడ్జ్ పి అరుణ కుమారి

**మధిర, అక్టోబర్ 21(మనం న్యూస్):**ఎంతోమంది అనాధలకు అభాగ్యులకు తోడుగా ఉంటూ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమాన్ని, వృద్ధులకు అండగా ఉండేందుకు నిషి హరిణి ఆదరణ ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ సుపరిచితమైన ఆదరణ ఫౌండేషన్, ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమాన్ని సత్తుపల్లి సీనియర్ జడ్జ్ పి అరుణ కుమారి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో సొంత కన్న బిడ్డల కన్నా ఎక్కువగా వారిని చూసే విధానం భోజనం చాలా అమోఘంగా ఉన్నాయి అంటూ విధి వంచితులై మతిస్థిమితం సరిగా లేక అత్యంత దయనీయ పరిస్థితులలో ఉన్న అనాధలకు అభాగ్యులకు మరియు రోడ్డు యాక్సిడెంట్లలో సొంత వాహనంలో క్షతగాత్రులైన వారిని తరలిస్తు ఆర్కే ఫౌండేషన్ వారు చేస్తున్న సేవ ఎంతో అమూల్యమైనది. వీరికి శాశ్వత స్థలం నైట్ షెల్టర్ ను ప్రభుత్వం తరపున అందేటట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సీనియర్ సివిల్ జడ్జ్ అరుణకుమారి ని అనాధ ఆశ్రమానికి స్థలం కోసం అభ్యర్థించగా వెంటనే స్పందించి ఎమ్మార్వో వద్దకు తీసుకువెళ్లి స్థలం కోసం వారిని అభ్యర్థించి ఎలాగైనా ఆర్కే ఫౌండేషన్ వారికి కొంత స్థలం అందేలాగున వారితో మాట్లాడి ఎంతో సహాయం అందించిన జడ్జ్ అరుణ కుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంక ఫౌండేషన్ చైర్మన్ హెల్త్ డిపార్ట్మెంట్ లంక కొండయ్య గారు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు గారు జిల్లా నాయకులు యశోద మధిర నియోజకవర్గ అధ్యక్షులు కోట వెంకట్ నియోజకవర్గ వైఫ్ ప్రెసిడెంట్ కె.వి.ఆర్ ఆదరణ ఫౌండేషన్





నిర్వాహకురాలు నిస్సి హరిని అడ్వకేట్స్ నంబూరు జనార్ధన్ గారు నెల్లూరు రవి గారు తేలప్రోలు వెంకట్రావు గారు పల్లపోతు కృష్ణారావు గారు కావూరి రమేష్ పర లీగల్ వాలంటరీ వై సుజాత మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కూసుమంచి గ్రామంలో కౌండిన్య దళం

..గౌడ్ సంఘం ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం .. అన్నదానం ప్రారంభించిన దీప్తిక, తహశీల్దార్ సతీష్

**కూసుమంచి, అక్టోబర్ 21( మనం న్యూస్):** ఖమ్మం జిల్లా: కూసుమంచి గ్రామంలో కౌండిన్య దళం, గౌడ్ సంఘం ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన ఏడవ రోజు అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ , కుమార్తె దీప్తిక ,వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు అమ్మవారికి మూడుసార్లు పూజా హారతి, కళాకారుల తో కార్యక్రమాన్ని నిర్వహిస్తారని సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తి తెలిపారు . కూసుమంచిలో నివసిస్తున్న సభ్యులందరికీ తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ,విగ్రహ దాత మంద నాగులు వారి కుటుంబ సభ్యుల కు అందరికీ దేవీ నవరాత్రులు మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కూసుమంచి ఎమ్మార్వో సతీష్ కూడా దేవునికి కొబ్బరికాయ కొట్టి పూజ చేశా రు. భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మంద నాగేశ్వరరావు , మంద నాగులు, మంద మోహన్ రావు, మంద



వెంకట నరసమ్మ , వేముల శీను ,వేమల కలమ్మ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ మిలిసియ సభ్యులు అరెస్ట్

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలుః ఏఎస్పి




**భద్రాచలం, చర్ల అక్టోబర్ 21 (మనం న్యూస్):** చర్ల మండలంలోని వెంకట చెరువు గ్రామ అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బందితో నిర్వహించిన వాహన తనిఖీల్లో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆర్, పి, సి సభ్యులను( మిలిటెంట్లు) అరెస్టు చేశారు. శనివారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పి వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతం లో వెంకట చెరువు గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి తారసపడి, పారిపోవటానికి ప్రయత్నించగా వీరిని వెంబడించి పోలీసు వారు పట్టుకోవడం జరిగిందని ఏ ఎస్ పి తెలిపారు. అరెస్టు కాబడిన నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆర్ పి సి ( మిలిటెంట్లు) సభ్యుల వివరాలు 1) మడవి గంగ మూడ 25సం,,చిన్న ఉట్లపల్లి బీజాపూర్ జిల్లా, 2, మడవి అంద 35 సం,, రాంపూర్ గ్రామం, బీజాపూర్ జిల్లా, చత్తీస్ ఘడ్ 3, కొవ్వాసి మంగు 30 సం,,భీమారం గ్రామం, బీజాపూర్ జిల్లా చత్తీస్ ఘడ్ రాష్ట్రం గా తెలిపారు.వీరు పూజారి కాంకేర్ ఆర్ పి సి నందు మిలీషియా సభ్యులుగా ఉంటూ,నిషేధిత మావోయిస్ట్ పార్టీకి గత కొంత కాలంగాపని చేస్తూ వారు చెప్పిన పనులను చేస్తుంటారని.అంతేగాక నిషేధిత మావోయిస్ట్పార్టీ నిర్వహించే మీటింగులకి, సభలకి ఇతర గ్రామాల నుండి ప్రజలను బలవంతంగాబెదిరించి తీసుకు రావడం మరియు మావోయిస్ట్పార్టీ వారికి కావాల్సిన నిత్యావసర సరుకులుఅందించడం లాంటివి చేస్తుంటారని. అందులోభాగంగా మావోయిస్ట్ పార్టీకి చెందిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర అగ్రనాయకులు, బెటాలియన్కమాండర్ హిడ్మ, మరియు పామేడ్ ఏరియా కమిటీ సభ్యులు, అలాగే తెలంగాణ రాష్ట్ర సిపిఐ మావోయిస్ట్ పార్టీ అగ్రనాయకులు దామోదర్,ఆజాద్,మధు, అరుణ, లచ్చన్న,మంగతు,అర్జున్ మరియు ఇతర దళ సభ్యులుఅందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరిగేఎన్నికలను బహిష్కరించండి అని చెప్పే కరపత్రాలను చర్ల గ్రామ శివారులలో వేసిరావాలని అలాగే త్వరలో దీనికి సంబందించిన మీటింగ్ ఉంటుందని, దానికి సిద్దంగా ఉండాలని చెప్పే సమాచారం చెరవేయాలని పూజారికాంకేర్ ఆర్ పి సి మిలీషియా సభ్యులైన పై ముగ్గురిని ఆదేశించి వీరికి 60 కరపత్రాలను ఇచ్చి పంపించటం జరిగిందని, వీరు చర్ల గ్రామానికి పరిసరగ్రామలలో అట్టి కరపత్రాలను వేయడానికి వస్తూ, వెంకట చెరువు గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి తారసపడి, పారిపోవటానికి ప్రయత్నించగా వీరిని వెంబడించి పోలీసు వారు పట్టుకోవడం జరిగిందని, వీరి వద్దనుండి 60 కరపత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని భద్రాచలం ఏ.ఎస్.పి పరితోష్ పంకజ్ వెల్లడించారు. అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘవిద్రోహక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ బి. రాజగోపాల్, ఎస్ఐలు టి.వి.ఆర్ సూరి, ఆర్ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబరు 4న ఢిల్లీలో బహిరంగ సభ : కెవిపిఎస్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21 (మనం న్యూస్):** డిసెంబర్ 4వ తేదీన ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సోమపువ్వ రాము అధ్యక్షతన జరిగిన కేవీపీఎస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను అరికట్టాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం లో ఉన్నటువంటి మొత్తం దళితవాడలో సంతకాలు సేకరించి కోటి సంతకాల తోటి రాష్ట్రపతిని కలవనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు తిరుమలాయపాలెం మండలం నుంచి పెద్ద ఎత్తున దళితులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను మండల కార్యదర్శి నాగటి సురేష్ అధ్యక్షుడు సోమపొంగు రాము సల్వాది ఇజ్రాయిల్ పుట్టల ఉపేందర్ కొమ్ము నాగేశ్వరరావు మట్టి దుర్గాప్రసాద్ ఈ లక్ష్మీనారాయణ బి రాములు, కే శంకర్ తదితరులు పాల్గొన్నారు

## శివ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**కారేపల్లిరూరల్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతి లావుడియ తండా గ్రామానికి చెందిన లావుడియ శివ ఇటీవల కాలంలో మృతి చెందారు. శనివారం జరిగిన దశదిన కర్మకు మండల బిఆర్ఎస్ నాయకులు హాజరై శివ చిత్రపటానికి పూలమాలవేసి, నివళులర్పించారు. కాగా శివ కుమారుడు సంతోష్ మండల పరిధిలోని సూర్య తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ ఫోన్ లో సంతోష్ ను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, జడ్పిటిసి జగన్ నాయక్, కారేపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**కారేపల్లి, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కారేపల్లి మండల పరిధిలోనీ కారేపల్లి క్రాస్ రోడ్ లో గల దుర్గామాత ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తమండలి ఆధ్వర్యంలో లక్షరూపాయల నగదుతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపూరి లక్ష్మీనారాయణ భారతి, తేజస్విని, సతీష్ దంపతులు లక్ష రూపాయలు నగదును దండగా ఏర్పాటు చేసి అమ్మవారికి అలంకరించి, పీటలపై కూర్చొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా అన్నదానం

**కూసుమంచి, అక్టోబర్ 21(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో పలు గ్రామాల్లో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమాలను ఎమ్మెల్యే సతీమణి కందాళల విజయమ్మ ,కుమార్తె దీప్తిక ,కూసుమంచి ఎమ్మార్వో సతీష్ , తదితరులు ప్రారంభించారు, ఖమ్మం జిల్లా: కూసుమంచి మండలం గ్రామంలో కౌండిన్య దళం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన ఏడవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందాళ ల ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తిక వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానౌకార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు అమ్మవారికి మూడుసార్లు పూజా హారతి, కళాకారుల తో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అని ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తి తెలిపారు ,కూసుమంచి లో నివసిస్తున్న సభ్యులందరికీ తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ,విగ్రహ దాత మంద నాగులు వారి కుటుంబ సభ్యులకు వారి తరపున అందరికీదేవీ నవరాత్రులు మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



కూసుమంచి ఎమ్మార్వో సతీష్ కూడా దేవునికి కొబ్బరికాయ కొట్టి పూజ చేశా రు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు, అన్నదానికి సుమారు1600 మంది భక్తులు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ చిన్న మోహన్ ఎంపీపీ శీను మాజీ సర్పంచ్ భారీ వీరభద్రం, ఆశిక్ పాషా సీతా రాములు, బాలకృష్ణ రెడ్డి వేముల వీరయ్య ఎంపీటీసీ ఉపేందర్ , జొన్నలగడ్డ రవి , రామకృష్ణ మంద నాగులు గౌడ్ ,మంద నాగేశ్వరరావు గౌడ్ ( సీఎం ) మంద ప్రసాదు గౌడ్ మంద శేఖర్ మంద రాంబాబు గౌడ్ మంద చిన్న వెంకన్న గౌడ్ విష్ణు గౌడ్ మోహన్ గౌడ్ పెద్ద వెంకన్న అర్వపల్లి సాయి అర్వపల్లి ఉదయ్ గౌడ్ గౌడ్ అర్వపల్లి శీను, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండలం వద్ద అన్నప్రసాద వితరణ

**కారేపల్లి, అక్టోబర్ 21 (మనం న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు కృష్ణవేణి దంపతులు, భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్, కారేపల్లి ఎస్సు పుష్పాల.రామారావులు అమ్మవారిని దర్శించుకుని వేద పండితులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉమాశంకర్, ఎస్సు రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రజలు సమానత్వం ఏర్పడి ఆరోగ్యకరమైన సమాజం ఏ ం ్ప డ ే ం ద ా ు క ా ు దోహ ద ప డు త ు ం ద న్నా రు. సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, కో ఆప్షన్ ఎండి హానిఫ్,



సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, భూక్య రాంకిశోర్ నాయక్, బాణోత్ కోటి,భ ూక్య రాంకి, అంగోత్ మత్రు, వాంకుడొత్ కరణ్ సింగ్, భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బంజారా క్రాంతి సంఘ్ సభ కరపత్రాల ఆవిష్కరణ

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** రాష్ట్రీయ ఘుమంతు జన్ జాతి మోర్చా , మౌర్య క్రాంతి సంఘ్ , రాష్ట్రీయ గోర్ బంజారా క్రాంతి సంఘ్ రెండవ జాతీయ సంయుక్త సమావేశాలను పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్.నజీమా , కో- కన్వీనర్లు ఉపేంద్ర బాయి , బానోతు బద్రు నాయక్ , జి.నరేంద్ర లు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ , నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో నిర్వహించనున్న రెండవ జాతీయ సంయుక్త సమావేశాలను మాజీ పార్లమెంట్ సభ్యుడు ప్రొఫెసర్ ఏ సీతారాం నాయక్ ప్రారంభించనున్నారని తెలిపారు . బాం సేఫ్ , భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రామ్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశాలకు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్ , ఘుమంతు జన్ జాతి మోర్చా జాతీయ సమన్వయకర్త డాక్టర్ అనిల్ మానే , జి బి డబ్లు యస్ గౌరవ అధ్యక్షులు జీవన్ లాల్ లావుడియా లతోపాటు మరెందరో ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు . ఆదివాసులు , గిరిజన లంబాడీలు , దళిత వర్గాల తో పాటు



ఇతరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సమావేశాలను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు . మన భవిష్యత్తు - మన అస్తిత్వం , మన మనుగడ , ప్రణాళిక పై సమావేశాల్లో చర్చిస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కో కన్వీనర్ అబ్దుల్ రెహమాన్ , జంగీపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు జంపా నాయక్ , రవీందర్ నాయక్ , సురభి నాయక్ , శ్రీనివాస్ నాయక్ , మురళి నాయక్ , సతీష్ నాయక్ , సురేష్ నాయక్ , ఐక్యవేదిక నాయకులు అఖిల్ , ప్రసాద్ పాల్గొన్నారు

# అన్నదానం ప్రారంభించిన డాక్టర్ కోట రాంబాబు

**మధిర, అక్టోబర్ 21(మనం న్యూస్):** మధిర మండలం మాటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరైయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎగిటల కృష్ణారావు, వైస్ సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, కోలా శంకరరావు, మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్, మేదిశెట్టి వెంకటనారాయణ, సిద్ధి సాంబయ్య, కోలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానం

### ముఖ్య అతిథి కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటీ 9వ వార్షికోత్సవం నాయుడుపేట సుతారి బజార్ నందు వెంకీ స్వామి చౌదరి ఆధ్వర్యంలో ఘనంగామహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, పండితాపురం శ్రీను స్వామి చౌదరి , ధారావత్ కృష్ణ పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . సుమారుగా 2000 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు . గత తొమ్మిది సంవత్సరాల నుండి నిర్వహించబడుతుందని తెలిపారు . ఏడవ రోజు సందర్భంగా దుర్గాదేవి అవతారంతో అమ్మవారు దర్శనం ఇచ్చారు . అనంతరం వచ్చిన అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొట్టే మంగయ్య - జయమ్మ దంపతులు , సతీష్ - రజిని దంపతులు, ములకలపల్లి విజయ్ - ఉమా దంపతులు మరియు , దుర్గా , సత్తి , బిందు , నాగమణి , నరసింహ , నవీన్ , సీతమ్మ , మమత , శ్రీదేవి , మంజు ,రాధిక తదితరులు పాల్గొన్నారు .

## కందాల గెలుపు ఎవరు ఆపలేరు : బిఆర్ఎస్



**కూసుమంచి ,అక్టోబర్ 21(మనం న్యూస్) :** పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య పేర్కొన్నారు. మండలంలో పెరకసింగారం, జక్కేపల్లి, రాజుపేట ,రాజుపేటబజార్, ఈశ్వరమాదారం ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టో పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ , పాలేరు నియోజకవర్గంలో కందా ల గెలుపు ఖాయం అయిందని , ఆయన గెలుపుని ఎవరు ఆపలేరని ఉద్ఘాటించారు. గ్రామాలలో స్పందన చూస్తుంటే ప్రజలందరూ కందాల వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహా యం బాలకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా, రైతుబంధు అధ్యక్షుడు రామ్ కుమార్, ఎంపిటిసి వీరభద్రం ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మొదలైన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం వైరా రిజర్వాయర్ నుండి సాగు నీరు విడుదల

### జిల్లా కలెక్టర్ తో మాట్లడిన బాణోత్ మదన్ లాల్

**వైరా టౌన్, అక్టోబర్ 21(మనం న్యూస్):**

వైరా రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు భూములు నీరు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ జిల్లా కలెక్టర్ గౌతం దృష్టికి,నీటి పారుదల అధికారులు దృష్టి కీ తీసుకెళ్లి పంటల నీటి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేస్తామని తెలిపిన కలెక్టర్ సంబంధిత నీటి శాఖ అధికారులకు రిజర్వాయర్ కింద ఆయకట్టు భూములకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు . దీనితో స్పందించిన అధికారులు సోమవారం నాడు వైరా రిజర్వాయర్ నుండి సాగు నీరు విడుదల చేయనున్నారు.

# వైరా మున్సిపాలిటీ లో జోరుగా బీఆర్ యస్ ఇంటింటి ప్రచారం



**వైరా టౌన్, అక్టోబర్ 21(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ను గెలిపించాలని 20 వార్డులలో ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు ముమ్మరం చేశారు. ప్రతి వార్డులో జరిగే ఇంటింటా బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ప్రతి ఇంటికి వెళ్లిన బీఆర్ యస్ శ్రేణులు కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ మేనిఫెస్టోను తెలుపుతున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఒక పండగల చూపించిన నాయకుడు కేసీఆర్ అని రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు రైతు బీమా తో పాటు ఎన్నో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,దళిత బంధువు, ఆసరా పింఛన్లు ,ముఖ్యమంత్రి సహాయనిధి ,గృహలక్ష్మి ,కెసిఆర్ కిట్టు, గురుకులాలకు విద్యకు పెద్దపేట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. అదేవిధంగా కేసీఆర్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు రానున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దీశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జున్ రావు,డాక్టర్ కపా మురళి క్రిష్ణా, ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మధ్యేల రవి ,వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్లు మరికంటి డేడి కుమారి, మాదినేని సునీత ప్రసాద్, ఏదునూరి పద్మజ ,డాక్టర్ కోటయ్య ,దారేల్లి పవిత్ర కుమారి ,పట్టణ అధ్యక్షురాలు సక్కుబాయి, కో ఆప్షన్స్ సభ్యుడు బీమా, మరికంటి శివ ,ఏదునూరు శ్రీనివాసరావు,లాగడపాటి ప్రభాకర్, ,వనమా చిన్ని, అప్పం సురేష్ ,ఆదూారు ప్రేమ్ కుమార్,దోంతేబోయన వెంకటేశ్వర్లు, దొంతేబోయన గోపి ,యంద్రతి గోపాలరావు ,మూల దుర్గాప్రసాద్ ,పణీతి సురేష్ ,దాసరి శ్రీనివాస్ రావు, ఏనుగు హనుమంతరావు,తన్నీరు కిషోర్ తోటకూర వీరబాబు, వల్లేపు రాము, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్ ,రవి,కరుకొండ బోసు ,పణీతి నాగార్జున, మణిదీప్ ,బత్తుల ఫణి, నల్గొండ నాని, మదుపల్లి కృష్ణ, వజినే పల్లి చక్రవర్తి ,నూకల వాసు ,మిట్టపల్లి కిరణ్ కుమార్ ,కొణాతలపల్లి సుబ్బారావు, పుప్పల్ అనంతరామయ్య రంగా సత్యనారాయణ,మచర్ల శంకర్,అప్పారావు,ఏలూరి నరసింహారావు,అనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు

# ఈసి' మార్గదర్శకాలను పాటించాలి

– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21 (మనంప్రతినిధి):** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజని కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘునలపై ఫిర్యాదులు, ఎం.సి.ఎం.సి., నగదు, బంగారం పట్టివేత, సి విజల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలు నుండి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్, సీజర్ కమిటీ అధికారులు మధుసూదన్ రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘునలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై ల సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ సింగిల్ విండో యాప్ ద్వారా, ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను ఎం.సి.ఎం.సి. ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎం.సి.ఎం.సి., సువిధ యాప్, అఫ్ లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు.ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మధ్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం ప్రెస్ కు అందించాలని, దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణిత నమూనాలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనీఖీ వీడియో కెమేరాలో రికార్డు చేయాలని అన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవా లని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని , సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంగనపై ప్రజలు 1950 కంట్రోల్ నంబర్ కు కానీ, సి విజిల్ యాప్ కు కానీ పిర్యాదు చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు కంట్రోల్ నంబర్ కు 698 ఫిర్యాదులు రాగా 697 పరిష్కరించామని, ఒక దరఖాస్తు పెండింగ్ ఉన్నట్లు చెప్పారు. అలాగే సి విజిల్ యాప్ కు 27 పిర్యాదులు రాగా 11 ఫిర్యాదులను పిర్యాదు దారులు రద్దు చేసుకోగా, 16 ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు.

## ఓం నమో వెంకటేశాయ..



**ఎర్రుపాలెం, అక్టోబర్ 21(మనం న్యూస్):**ఎర్రుపాలెం మండలం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 7వ రోజు అమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఉదయం 10.00 నుండి శ్రీ అలివేలు మంగమ్మ పద్మావతి అమ్మవారి ఆలయములలో ప్రత్యేక పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులచే మహా చండీ హోమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు .ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, వేద పండితులు ఆలయ పర్యవేక్షకులు కె.విజయ కుమారి, అర్చకులు, సిబ్బంది మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## 31వ డివిజన్లో దేవి నవరాత్రులు నవరాత్రుల సందర్భంగా అన్నదానం



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని 31 డివిజన్ బోస్ సెంటర్ ప్రాంతంలో దేవీ నవరాత్రులు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుతున్న కమిటీకి అభినందనలు తెలియజేశారు. అలాగే ఇక్కడి పేద ప్రజలకు భక్తులకు వందలాది మందికి మహానదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నదాన మహాదానమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా సంఘం నాయకులు ఎర్ర సుకన్య, ప్రభావతి, ఎస్.కె మస్తాన్, ఆవుల శీను, మల్లికార్జున్, శ్రీనివాస్, బాల్తు సతీష్, ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల లలిత దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన నామ

### ఒద్దు నారాయణరెడ్డి కుటుంబానికి ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన నల్లమల పూర్ణచంద్రరావు సతీమణి లలిత ఇటీవల మరణించగా శనివారం హరిత గార్డెన్స్ నందు జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు అలానే వీడిఓస్ కాలనీ కి చెందిన ఒద్దు నారాయణరెడ్డి కుమార్తె అనూష ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లిన ఎంపీ నామ నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు గొడ్డేటి మాధవరావు, పాటిబండ్ల ప్రసాద్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

# మధిర బిజెపి అభ్యర్థిగా చిలువేరు సాంబ ఖరారు?

**మధిర, అక్టోబర్ 21(మనం న్యూస్) :** మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా చిలువేరు సాంబ పేరు ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తుంది.మధిర నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పలువురు పేర్లు ప్రతిపాదనలోకి వచ్చినప్పటికీ వారందరి కన్నా సామాజికపరంగా చిలువేరు సాంబ బిజెపి అభ్యర్థి అయితే గట్టి పోటీ ఇవ్వగలుగుతారని బిజెపి అధిష్టానం భావిస్తుంది. అంతేగాక మధిర నియోజకవర్గంలో గత 15 సంవత్సరాల పైగా పార్టీని అంటిపెట్టుకొని రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయిలో పార్టీలో అనేక పదవులు చేపట్టి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. అంతేకాక బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలూరు నాగేశ్వరావు లకు నమ్మినబంటుగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉండడం సాంబకు కలిసొచ్చే అంశం.అంతేకాక సామాజికపరంగా నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు సుమారు 40 వేలకు పైగా ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గం శిరివేలు సాంబకు అండగా ఉంటారు అనే కోణంలో కూడా అధిష్టానం ఆలోచన చేస్తుంది.సాంబ నివాస ప్రాంతంలో అత్యధికంగా వారి సామాజిక వర్గ ఓట్లు 6000 పైగా ఉండటం గమనార్హం. అంతేకాక టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలు ప్రకటించిన అభ్యర్థులు మాదిగ సామాజిక వర్గం వారు ఎవరూ లేకపోవడంతో ఇది సాంబకు కలిసొచ్చే అంశంగా బిజెపి పార్టీ ఆలోచిస్తుంది. అంతేకాక ఎమ్మార్పీఎస్



వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తో చిలువేరు సాంబకు సన్నిహిత సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.ఏది ఏమైనా మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా చిలువేర సాంబకు టికెట్ రావటం ఖాయంగా కనిపిస్తోంది.

# తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం

**కమల రాజ్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్న లింగాల అభిజ**



**మధిర, అక్టోబర్ 21(మనం న్యూస్):** నవంబర్ 30న జరగనున్న మధిర అసెంబ్లీ ఎన్నికల్లో మా నాన్నగారైన మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుని గెలిపించాలని కోరుతూ శనివారం ఆయన కుమార్తె అభిజ్ఞ మధిర పట్టణంలోని ఎనిమిదో వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల అభిజ్ఞ మాట్లాడుతూ నిరంతరం మధిర ప్రజలకు అందుబాటులో ఉండే లింగాల కమల్ రాజు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో 8వవార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, 19వ వార్డు కౌన్సిలర్ దిరావత్ మాధవి, 8వ వార్డు అధ్యక్షులు బొల్లిపల్లి కృష్ణ, టౌన్ సోషల్ మీడియా ఇంచార్జి. బొల్లిపల్లి హనుమంతురావు, రూరల్ సోషల్ మీడియా ఇంచార్జి. గధసిరి కృష్ణ, ఆవల గోపి,ఓరుగంటి విజయ్, బొద్దుల పెద్ద మోషే, అదంకి రాంబాబు, యన్నంశెట్టి శివకుమారి, భూక్యా చంద్ర, యన్నంశెట్టి వెంకట్రావమ్మ, అద్దంకి వెంకయ్య బాబు,అరుద్ర కొండా పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న నగరానికి సౌకర్యాలు కల్పన

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో):** ఖమ్మం నగరం అత్యంత వేగంగా విస్తరిస్తోంది.. అందుకు తగ్గట్లు అన్ని సౌకర్యాలు కల్పించాం. ఖమ్మం కార్పొరేషన్ లోని డివిజన్ లలో ప్రజల విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్లు అడిగి మరీ వేశామని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అన్ని డివిజన్ లలో ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా డ్రెయిన్లు మంజూరు చేశామని, ప్రజా అవసరాలు గుర్తించి అన్ని పనులు చేశామన్నారు.ˇసహజంగా ప్రజలు ముఖ్యంగా కోరుకునేది రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు ఇలా కనీస సౌకర్యాలు మాత్రమే అడుగుతారని వారి అనసరాలకు అనుగుణంగా అన్ని పనులు చేశామని చెప్పారు. అవన్నీ నేనే అడిగి మరి చేయించిన.. అవసరం ఉన్న ప్రతి చోట్ల రోడ్లు వేశామని, ఇంకా మరిన్ని నిధులు తీసుకొస్తామని ఇప్పటికే కేటిఆర్ ఇటీవలే రూ.100 కోట్ల రూపాయలు ఇచ్చారని వివరించారు. అభివృద్ధి నిత్య ప్రక్రియ.. కొనసాగుతునే ఉంటుంది అన్నారు.నాపై ఉన్న నమ్మకంతో రెండు పర్యాయాలు గెలిపించారు.. అదే నమ్మకంతో మూడవ సరి గెలిపించాలని కోరుకుంట ున్ననని పేర్కొన్నారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుని ఖమ్మం ను ఆదర్శమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నా ..అభివృద్ధి చేతకానీ వాళ్లు, ఏమి చేయడం రాని వాళ్లే మాటలు చెప్తారు.. నేను కేవలం చేతలు మాత్రమే చేస్తా.. అది ప్రజలందరికీ తెలుసు. నేను చేస్తున్న అభివృద్ధికి అడ్డు పడాలని, కాళ్ళలో కట్టెలు పెట్టాలని ఇక్కడ చాలా మంది విశ్వ ప్రయత్నం చేసి విఫలయత్నం చెందారని అన్నారు.. నాపై నమ్మకం, ప్రేమ చుపినందుకు సర్వదా కృతజ్ఞుడను, మీరు చూపించిన అభిమానాన్ని అభివృద్ధి రూపంలో మీకు కనుక గా ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమ ంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభ ూషణం, మేడారపు వెంకటేశ్వర్లు, బిచ్చాల తిరుమలరావు, తన్నీరు రవి, రాంబాబు, ప్రవీణ, హైమవతి, రామారావు, అంజి రెడ్డి, కిషోర్ తదితరులు ఉన్నారు.

# పువ్వాడ వసంతలక్ష్మి ప్రచారం



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తు గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ లో డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్చార్జ్ కోల్లు పద్మ, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన తాళ్లూరి జీవన్



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ, ఖమ్మం కమ్మ మహాజన సంఘం జిల్లా సెక్రటరీ తాళ్లూరి జీవన కుమార్ శనివారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు సమక్షంలో ఆఖఖి పార్టీలో చేరారు.వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బత్తుల మురళీ, గొల్లపూడి హరికృష్ణ, పగడాల నాగరాజు తదితరులు జీవన్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# ఖమ్మంలో జరిగిన అభివృద్ధి ఎక్కడా లేదు

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్) :** ఖమ్మం నగరం 26వ డివిజన్ బ్రాహ్మణ బజార్ నందు సర్వదేవభట్ల అనంత రామం ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరంలో జరిగిన పనులు మరే మరెక్కడా జరగలేదని, గడచిన 9ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేనిమీద దృష్టి పెట్టలేదన్నారు. చేసిన పనులన్నీ మీ స్వీయ అనుభవంలో ఉన్నాయి.. హైద్రాబాద్ లో కేటిఆర్ ఏ పనులైతే అమలు చేస్తారో అవి ఇక్కడ అమలు చేస్తున్నామన్నారు. ఉదాహరణకు హైద్రాబాద్ లో విడిఎఫ్ టెక్నాలజీతో వేసిన సీసీ రోడ్స్ ను ఖమ్మం కార్పొరేషన్ వ్యాప్తంగా వేశామని వివరించారు. రాజకీయాలలో ఎలాంటి స్వార్థం లేకుండా నా ఖమ్మం అన్న భావనతో గొంగళిపురుగు లా ఉన్న ఖమ్మంను సీతాకొకచిలుక లా మార్చి చుపించామన్నారు. గురువర్యులు అవధానుల ప్రసాద్ అవదాని ఆశీస్సులతో నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా విజయాన్ని సాధించాను.. వారి లేని లోటు తెలుస్తుంది.. వారి శిష్యులు ఆ భాధ్యత తీసుకొని నా విజయానికి కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మన బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మెన్ విజయ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, పురోహిత సంఘం గౌరవాధ్యక్షుడు దుర్గా ప్రసాద్ శర్మ, వైదిక సంఘం కార్యదర్శి జగన్నాద్ శర్మ, సతీష్ శర్మ, నాయకులు పగడాల నాగరాజు, పునుకొల్లు రాంబ్రహ్మం, గౌతం బాబా, అసిఫ్ అహ్మాద్, దోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# తులిసమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం బిఆర్ఎస్ నాయకుడు సరుపుడి సతీష్, సరిపుడి గోపి సందేశ్ నాయనమ్మ సరిపుడి తులిసమ్మ మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం చైతన్య నగర్ లోని వారి నివాసంకు వెళ్లి భౌతికాయన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. తులిసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ విజయ్ కుమార్, పగడాల నాగరాజు, జాబిశెట్టి శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# నగరంలో తుమ్మల విస్తృత పర్యటన

....పలువురి ప్రముఖులను కలిసిన తుమ్మల

....కాంగ్రెస్‌లో చేరిన యేర్నేని రామారావు

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో):** ఖమ్మం పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త. జీవి మాల్ అధినేత, గుర్రం.ఉమా నివాసానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వర్లు, దీపక్ చౌదరి, కమ్మర్తపు మురళి, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

–ఖమ్మం పట్టణ 5వ డివిజన్ సీనియర్ నాయకులు, ఎల్లంపల్లి. హనుమంతరావు ఇంటికి తుమ్మల వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

– ఖమ్మం పట్టణ ముస్లిం మైనార్టీల సంఘం నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త వాహబ్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, కమర్తపు మురళి, చావా. నారాయణరావు, ముస్తఫా, ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

– ఖమ్మం పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త అరవేపల్లి అశోక్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

– ఖమ్మం జిల్లా గోల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బందు. సూర్యం ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా తుమ్మల కలిశారు.

– రఘునాథపాలెం మండలం గిరిజన బిడ్డ మహిళా నాయకురాలు తారని మర్యాదపూర్వకంగా తుమ్మల కలిశారు.

**మైనార్టీల సంక్షేమానికి పాటుబడ్డా : తుమ్మల**

మైనార్టీల సంక్షేమం తో పాటు రాజకీయ అవకాశాలు దక్కేలా పాటుపడ్డానని మాజీ మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఖమ్మం మైనార్టీలు నాకు అండగా ఉన్నారన్నారు. ఖమ్మం లో రహదారులు, మున్నేరు పై హై లెవల్ బ్రిడ్జ్ లతో ప్రగతి బాటలు వేశానన్నారు. అరాచక అవినీతి లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం మైనార్టీ సోదరులు ఆలోచన చేయాలని కోరారు. కాంగ్రెస్ గెలుపుతో మైనార్టీ లకు మహర్దశ పట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, కామ ర్తపు మురళి, ఖాదర్ బాబా,ముస్తఫా, కాం గ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

**అన్నదానంలో పాల్గొన్న తుమ్మల**

ఖమ్మం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు పురస్కరించుకొని ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా అల్లిపురం గ్రామంలోని ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం దగ్గర పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. 57వ డివిజన్ కార్పొరేటర్ ఎండి రఫీదా బేగం ముస్తఫా ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్‌టి రోడ్డు లోని వేముల వెంకట ప్రసాద్ , విజయ్ స్వామి, వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని బొక్కల గడ్డ ప్రాంతంలోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్లో చేరిన ఎర్నేని రామారావు**

ఖమ్మం జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు ఎన్నిని రామారావు శనివారం తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, తుంబూరు దయాకర్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్, కమర్తపు మురళి, చావా నారాయణ రావు, తుపాకుల యలాగొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పొనుగోటి ఇంటికి తుమ్మల**

ఖమ్మం నియోజకవర్గ రాజకీయాలపై తెలంగాణ యువజన జేఏసీ చైర్మన్ మద్దిశెట్టి అజయ్ తో కలిసి పొనుగోటితో తుమ్మల నాగేశ్వరరావు చర్చలు జరిపారు. ఖమ్మం నియోజకవర్గం నుండి అసెంబ్లీ స్థానం బరిలో ఉండనున్న తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమకారులను నియోజక వర్గంలో కీలకమైన వృత్తులతో చర్చలు జరుపుతున్నారు. ఇదే క్రమంలో తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ దీక్ష సమయంలో ఖమ్మంలో కేసీఆర్ తో పాటు రెండవ ముద్దాయిగా అరెస్టు అయిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోనుగోటి సంపత్ తో శనివారం తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ భేటీ ఖమ్మం రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన సంపత్ నాటి నుంచి నేటి వరకు ఖమ్మం నియోజకవర్గం రాజకీయాల్లో చురుకుగా ఉంటున్నారు. ఇంతకాలం అధి కార టీఆర్ ఎస్ పార్టీకి అండదండగా నిలిచి న సంపత్ ను తుమ్మల కలవడంతో రాజకీ యం దశావతారంగా మారింది. ఈ భేటీలో త్వరలోనే తెలంగాణ యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ నిర్వహణకు ప్లాన్ చేసినట్లు సమాచారం.





















# మంత్రి పువ్వాడ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన 100 మత్స్యకారుల కుటుంబాలు..

ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్)ః ఖమ్మం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సింగు శ్రీనివాస్ తో పాటు 100 కుటుంబాలు శనివారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేసిన వారిలో బుర్రా వెంకటేశ్వర్లు, యాకూబ్ మియా, గొనెల వెంకన్న, ఓ శ్రీను, అంజయ్య, గోనెల శ్యాం, అంబటి మట్టయ్య, సురేష్ తో పాటు 100 కుటుంబాలు ఆక్షి లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం మత్సకారుల కుటుంబాలకు చేసిన సంక్షేమం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు.గ్రామంలో చెరువుల అభివృద్ధి చేసి మత్సకారులకు ఉచిత చేప పిల్లల ను పంపిణి చేసి నీలి విప్లవం తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించి మత్సకారుల కుటుంబాలను ఆదుకుందన్నారు. మనకు ఇంత చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని, రానున్న ఎన్నికల్లో



బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, పగడాల నాగరాజు, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ, కుడుములు సత్యనారాయణ, మెడ మచ్చగిరి, జాలా రామయ్య తదితరులు ఉన్నారు.

## తిరిగి గులాబీ గూటికి చేరిన సుబ్బారావు..



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్)ః** ఖమ్మం నగరం 31వ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెల్లంపల్లి వెంకట సుబ్బారావు మళ్ళీ గులాబీ గూటికి చేరుకున్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో సుబ్బారావు చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా ఇళ్ళలోకి వచ్చి కండువాలు, శాలువాలు కప్పి సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని సుబ్బారావు ఆక్షేపించారు. తాను ఎప్పుడూ బిఆర్ఎస్ పార్టీ నాయకుడినిగానే ఉంటానని మరే ఇతర పార్టీలకు వెళ్లాల్సిన అంత అవసరం రాలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జెసి కృష్ణ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, డోకుపర్తి సుబ్బారావు, ఎపురి రాధిక, గజ్జెల కృష్ణ, శోభా, ప్రణతి, సిరి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్) ః** ఖమ్మం నగరం వీడిఓస్ కాలని లోని ఓ ప్రైవేట్ హోటల్ నందు బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. బిచ్చాల తిరుమల రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, న్యాయవాదులు పొట్ల శ్రీకాంత్, కొత్తా వెంకటేశ్వరరావు, మామునేని మురళీధర్ రావు, మల్లాది వాసుదేవ రావు, మేకల సుగుణ రావు, పులిపాటి ప్రసాద్, వనం కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# రాజకీయ పార్టీలు ఎన్నికల నియమాలను అనుసరించాలి : ఎన్నికల రిటర్నింగ్ అధికారి



**సత్తుపల్లి, అక్టోబర్ 21(మనం న్యూస్)ః** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువలన వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్డీవో అశోక చక్రవర్తి తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని, అక్రమ మద్యం డబ్బులు అరికట్టేందుకు ప్రతి ఓటరు సమాచారం ఎన్నికల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించవచ్చని అందుకుగాను సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలు ఎన్నికల నియమావళి ఉల్లంఘలను తదితర ఎన్నికల సంబంధిత విషయాలను మొబైల్ నెంబర్ 9032829032 నెంబర్కు వాట్సప్ ద్వారా కానీ ఫోన్ కాల్ ద్వారా గాని అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. లేదా మొబైల్ యాప్ లో సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా ఎన్నికల అధికారులకు 24 /7 సమాచారం అందించవచ్చని సమాచారం అందిన వెంటనే 100 నిమిషాల లోపే ఎన్నికల ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక ఎంపీడీవోలు ఐదు మండలాలలో నోడల్ ఆఫీసర్లుగా గ్రామాలలో ఎన్నికల సరళ సమాచారం ని ఎప్పటికప్పుడు పర్వేక్షిస్తుంటారని , వీరితోపాటు సెక్టార్ ఆఫీసర్లు రూటు ఆఫీసర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రూటు ఆఫీసర్లు ,సెక్టార్ ఆఫీసర్లుకు పరిధి, 10- 12 పోలింగ్ కేంద్రాల పరిమితి ఉంటుందని, రాజకీయ పార్టీలు ప్రచార నిమిత్తం ముందస్తు పరిమిషన్ కోసం 48 గంటల ముందు ఆన్లైన్లో అప్లై సువిధ యాప్ ద్వారా ర్యాలీలు, మీటింగులు, సౌండ్ సిస్టం, ఆన్లైన్లో చలానా ద్వారా పైకం చెల్లించి ముందస్తు పరిమీషన్ తీసుకోవాలని, మసీదు, చర్చి , వంటి ప్రదేశాల్లో ఎన్నికల మీటింగులు ఏర్పాటు చేయరాదని, సోషల్ మీడియా వేదికగా వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు ప్రజలను రెచ్చగొట్టే అభ్యంతరకర వ్యాఖ్యలు పోస్ట్ చేస్తే ఎన్నికల నియమావళి అనుసరించి వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.

నియోజకవర్గం లో అక్టోబర్ 4 వరకు 2,38,621 గాను పురుషులు 1,16,968, మహిళా ఓటర్లు, 1,21645, థర్డ్ జండర్ 8 మంది ఉన్నారన్నారు, సత్తుపల్లి నియోజకవర్గం లో మొత్తం 291 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు పోలింగ్ కేంద్రానికి 1500 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే లాగా ఏర్పాటు చేశామని, నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు కలిగిన కేంద్రం అయ్యగారి పేట 190 కేంద్రంలో 1667 ఓట్లు ,అత్యల్ప పోలింగ్ కేంద్రం పెనుబల్లి మండలం కొత్త అగ్రహారం 155 కేంద్రంలో 271 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు, కొత్త ఓటర్లు నమోదు ప్రక్రియ ఈనెల 25 వరకు పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, మద్యం , నగదు రహణా అరికట్టే అందుకు సరిహద్దు ప్రాంతాల్లో పలు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వైరా నియోజకవర్గంలో బీజేపీని గెలిపించాలి


**ఏన్కూరు, అక్టోబర్ 21(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బీజేపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి రాష్ట్ర ఎన్నికల సంస్థాగత ఇంచార్జి మధుకర్ అన్నారు. శనివారం ఏన్కూరులోని పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంఛార్జ్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బీజేపీ గెలుపు దిశగా బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంఛార్జ్ లు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, విష్ణు కాంత్, రాష్ట్ర నాయకులు బీపీ నాయక్, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరరావు, నరుకుల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సరిహద్దు రాష్ట్రాల ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం

## నాటు సారా అక్రమ మద్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయం

**సత్తుపల్లి, అక్టోబర్ 20(మనం న్యూస్)ః** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలు-2023 సందర్భంగా శనివారం సత్తుపల్లి కేంద్రంగా ఖమ్మం జిల్లాకు సరిహద్దుగా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏలూరు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లాలకు సంబందించిన ఖిఉఆ అధికారులు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మద్యం ప్రభావాన్ని నిరోధించడం, నాటు సారాయి రవాణా తయారీకి ఉపయోగపడే ముడిపదార్థాలైన బెల్లం, పటికని పూర్తిగా నిర్మూలించడం ఎజెండాగా సరియైన ప్రణాళికలు




సిద్ధం చేసుకోవడం జరిగింది.అక్రమ మద్యం, నాటుసారాయి ఎండు గంజాయి రవాణాను పూర్తి అరికట్టేందుకు ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లాకు సరిహద్దు ప్రాంతాలలో మెడిశెట్టి వారిపాలెం, వెంకటాపురం, ముత్తగూడెం, పేరువంచ గ్రామాలలో సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేయుట కొరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కు చెందిన జనార్దన్ రెడ్డి డిప్యూటీ కమిషనర్, ఎ. గణేష్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఇబి ఉన్నత అధికారులు చందన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# మనం మహబూబాబాద్

ఆదివారం | 22 | అక్టోబర్ | 2023 | పేజీలు : 03




# త్యాగానికి, సేవకు ప్రతీక పోలీస్ శాఖ

- జిల్లా కలెక్టర్ కె.శశాంక
- పోలీస్ అమరవీరులకు ఘన నివాళి
- ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం : ఎస్‌పి



**మహబూబాబాద్, అక్టోబర్ 21(మనం ప్రతినిధి):** త్యాగానికి, సేవకు పోలీస్ శాఖ ప్రతీక అని కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ1959 అక్టోబర్ 21 నాడు భారత భద్రతా దళాలపై చైనీయులు చేసిన దాడిలో అమరత్వం పొందిన దళాలకు స్మారకంగా నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్డే) నిర్వహిస్తున్నామని, విధి నిర్వహణలో పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నోఒడి దిడుగులను ఎదుర్కొని అసువులు బాసిన పోలీసు అమరులకు ఘన నివాళులు అర్పించడంతోపాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మారుతున్న సమాజంలో భాగంగా టెక్నాలజీలో వచ్చిన మార్పుల దృష్ట్యా పోలీసు శాఖ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని, గతంలో సంఘ విద్రోహక శక్తుల నుండి మాత్రమే సవాళ్లు ఎదురయ్యేవని, సైబర్ ఎటాక్ ద్వారా టెక్నాలజీకి సంబంధించిన ఇతర అంశాల ద్వారా అనేక సవాళ్లను పోలీస్ శాఖ ఎదుర్కొంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. మారుతున్న పరిస్థితులను తెలంగాణ పోలీస్ నవీకరించుకుంటూ దేశంలోనే అత్యున్నత పోలీసుగా మన్నలను పొందుతుందని కలెక్టర్ అన్నారు.ఖాకీ యూనిఫామ్ త్యాగానికి, సేవకు ప్రతీకగా నిలుస్తుందనీ, కర్తవ్యాన్ని నిర్వర్తించడంతోపాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉంటుందని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ వివిధ విభాగాల పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అందిస్తున్న సేవలపట్ల కలెక్టర్ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.పోలీసు అమరవీరుల సంస్మరణ 3లో..

# పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

## నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. తొర్రూరు మండలం ఫతేపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది ఏమీ లేదని ,కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్షల కోట్ల అవినీతి పాల్పడ్డారని రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేటీఆర్, కెసిఆర్ ఖజానా నింపుకుంటే, పాలకుర్తిలో దగా దయాకర్ రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేని పనులు చేసి వేల కోట్ల రూపాయలు తన ఖజానాలో వేసుకున్నాడు. రాష్ట్రంలో కేడీని, పాలకుర్తిలో ఈ దొంగని తరిమికొట్టేందుకు 3లో..

# తెలంగాణలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- మళ్ళీ అధికారం కెసిఆర్‌దే!
- కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరు
- ఒక్క రోజులోనే అన్ని సమస్యలు తీరవు
- రాజకీయ నేత గానే కాదు, ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా అనేక సేవలు
- ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి
- మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూరు, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం. మళ్ళీ అధికారం కెసిఆర్ దే! 40 ఏళ్ల నా రాజకీయ అనుభవంతో చెబుతున్న. ఎవరు ఏ సర్వేలు చెప్పినా నమ్మొద్దు! గతానికి మించి పాలకుర్తిలో నా మెజారిటీ వస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హైదరాబాద్ లో స్థిర పడిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన డ్రైవింగ్ స్కూల్ వాహనదారుల ర్యాలీ ని పాలకుర్తి లో ప్రారంభించారు. తొర్రూరు లో జరిగిన ర్యాలీలో పాల్గొని, ఆత్మీయ 3లో..

## గాదె యాకయ్యకు బిఆర్ఎస్ నాయకుల నివాళి



**కురవి, అక్టోబర్ 21 (మనం న్యూస్):** కందికొండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్ తాతయ్య గాదె యాకయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో పరమ పదించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు బండి మాధవ్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వడ్డూరి మహేష్,కాట్యాల వీరన్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు, గాజ మల్లయ్య ,గాజ తిరుమల్, గాజ యుగెందేర్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి కోర్ని సృజన్ కుమార్ గద్దికొప్పుల అశోక్ తదితరులు నివాళులు అర్పించారు

## అనిల్ భౌతికకాయానికి నివాళి



**పెద్దవంగర, అక్టోబర్ 21(మనం న్యూస్):** పెద్దవంగర మండలంలోని ఔతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ అనిల్ (32) అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అనిల్ భౌతికాయానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, నాయకులు సుధాకర్, ప్రభాకర్, సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి, చాట్ల లక్ష్మీనారాయణ, నరసింహాచారి, వెంకటేష్, శివకుమార్ గౌడ్, రాజు, సందీప్, గోపాల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**పెద్దవంగర, అక్టోబర్ 21, (మనం న్యూస్):** కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బొట్టుమంచి ఆనంద్, చెన్నబోయిన రవి, ఉప్పర గూడెం గ్రామం నుండి పెద్ది కొమురయ్య, వెంకటయ్య, యాకయ్య, వెంకటేశం, రహీమ్ లకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ,ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరామ్ సుధీర్, వెంకటరామయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఏఎస్పీ



**కురవి, అక్టోబర్ 21(మనం న్యూస్):** మండల కేంద్రంలో కొలువై ఉన్న భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారిని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పి చెన్నయ్య దర్శించుకోని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఏఎస్పీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట కురవి ఎస్ఐ బైరు గోపి, కానిస్టేబుల్ చిర్ర యాకన్న ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ సందర్భంగా కోలాటం గ్రూప్ మహిళలకు చీరలు పంపిణీ



**కేసముద్రం, అక్టోబర్ 21 (మనం న్యూస్ ):** మండలం లోని కేసముద్రం విలేజీ చైతన్య నగర్ కాలనీకి చెందిన 25 మంది కోలాటం గ్రూప్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తామంతా వివిధ పార్టీ కార్యక్రమాల ప్రచారానికి వెళ్తామని, అందరికి ఒకే రకమైన చీరలు కావాలని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను కోరగా వెంటనే స్పందించిన ఆయన మహిళలకు సద్దుల బతుకమ్మ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ అని,ఈ పండగ సందర్భంగా ఆడ బిడ్డలందరికి చీరలు అందజేసే అవకాశం నాకు కల్పించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తున్నానని తెలియజేశారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామర కొండ ప్రవీణ్ మాట్లా డుతూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ ద్వారా సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవలను అభినంది ంచారు. అనంతరం గ్రూప్ మహిళలు సమ్మయ్య గౌడ్ ను, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు, చైతన్య నగర్ మహిళలు పందుల ఎల్లమ్మ,వళ్ళందాస్ ప్రమీల,గుడెల్లి పద్మ, భాగ్యమ్మ, సావిత్ర, కళమ్మ, సంధ్య, స్వప్న, యశోద ,రేణుక, మహేశ్వరి, మంగమ్మ, ఎల్లమ్మ, సంధ్య, కొలమ్మ, విజయ, అరుణ, శిరీష, వసంత, నిఖిత, సాగరిక, సంగీత, రాధ లు పాల్గొన్నారు.

## బీజేపీ విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి



**తొర్రూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ విజయం కోసం కార్యకర్తలలంతా సమిష్టిగా కృషి చేయాలి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు ఈసారి మంచి అవకాశం వచ్చింది కాబట్టి క్షేత్ర స్థాయిలో బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న నాయకులకు ఎవరికీ టికెట్ వచ్చినా అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని తెలిపారు.ఈసమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్,మోడెపల్లి సోమన్న,గడ్డం నరేందర్, చింతా స్రృజన్, అలిసేరి రవిబాబు వివిధ మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, భాగాల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం హైటెక్ మల్టీ జిమ్ విద్యార్థుల ప్రతిభ



**తొర్రూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** హైదరాబాద్ లోని తెలంగాణ పవర్ ఫిట్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెంచ్ ఫ్రెష్ ఛాంపియన్షిప్ పోటీలలో తొర్రూర్ మండల కేంద్రానికి చెందిన సాయిరాం హైటెక్ మల్టీజిమ్ విద్యార్థులు ప్రతిభ చూపారు. సబ్ జూనియర్ 65 కేజీల బెంచ్ ప్లస్ విభాగంలో మహమ్మద్ షోయబ్ అలాగే జూనియర్ విభాగం 75 కేజీల బెంచ్ ప్లస్ లో టి రాజు మొదటి స్థానాలలో ఎంపికయ్యారు. నవంబర్ 22 నుండి 27వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిమ్ ట్రైనర్ రావుల వెంకటేష్ ఒక ప్రటనలో ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ వెంకట్ మాట్లాడుతూ మొదటిసారిగా తొర్రూర్ నుండి జాతీయ స్థాయికి ఎంపిక అవుతున్న వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఉషోదయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు

**తొర్రూర్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తొర్రురు మున్సిపాలిటీ: ఉషోదయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మాడుగుల రోహిత్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు రావణ వధ యతీరాజరావు పార్క్ లో జరగనున్నాయి అలరించే నృత్యాలు, సినిమా ఆర్టిస్టులతో ప్రోగ్రామ్స్,మిమిక్రి, అతిరథ మహారధులతో ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలు కళ్ళు మిరుమిట్లు గొలిపే లైటింగ్ తో ఇంకా అనేకమైన ప్రోగ్రామ్స్ తో దసరా ఉత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు అలాగే విశిష్ట అతిధి రాష్ట్ర ఆరోగ్య ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావుపాల్గొంటారు ఈ సందర్భంగా మాడుగుల రోహిత్ మాట్లాడుతూ అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు కుటుంబ సమేతంగా అందరూ హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించాలని, మద్యం సేవించి ఎలాంటి అవాంచనీయ ఘటనలకు పాల్పడొద్దని హెచ్చరించారు.

## గుబ్బ తెగులుతో మిరపకు నష్టం

### రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి : నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, అక్టోబర్ 21 (మనం న్యూస్):** మిరప పంటకు గుబ్బ తెగులు సోకి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కొరివి మండల ప్రాంతంలో గుబ్బ తెగులు సోకిన మిరప పంటను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మిరపకు గుబ్బ తెగులు సోకి పూత, కాత లేకుండా నిట్ట నిలువునా ఎండిపోవడంతో రైతులు రకరకాల మందులను పిచకారి చేసినా లాభం లేకుండా పోయిందన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రైతులను పట్టించు కోవడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు పంటలను పరిశీలించి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ బృందంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వర రావు, నాయకులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,కరణం రాజన్న, కురియాల వీరన్న, కృష్ణ, శివ, అశోక్ ,నితిన్ పాల్గొన్నారు.

# త్యాగానికి, సేవకు ప్రతీకగా పోలీసు శాఖ

(మొదటి పేజీ తరువాయి)

దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటామనీ, భారత్–చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న హాట్ స్ప్రింగ్ అనే ప్రాంతం, అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని దేశవ్యాప్తంగా విధినిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైందనీ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవనీ, 1959 అక్టోబరు 21న డిఎస్పి కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పిఎఫ్ జవాన్లు హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదుర్కొని పోరాడిందనీ, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారనీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ పవిత్రస్థలంగా రూపు దిద్దుకున్నదనీ,ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలను మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడమని, ఉగ్రవాదం, నక్సలిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తిమీద సాము లాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించిందనీ, ఈ దశలో త్యాగాలకు భయపడకుండా వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించడం జరిగిందనీ, ఈ రోజు మనం సంఘ వ్యతిరేకులు క్రూరమైన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామనీ ఎస్.పి.అన్నారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 189 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులైనారనీ, తమ జీవితాలను త్యాగం చేసి మన దేశ ఐక్యతను, శాంతి భద్రతలను సంఘ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాదులు తీవ్రవాదుల దాడుల నుండి రక్షించారనీ, వారికి ఈవిధంగా ఘన నివాళి అర్పిస్తున్నామనీ, వారి అమూల్యమైన త్యాగాలను మనం మరచి పోకూడదనీ, వారి త్యాగాల వల్ల మన జాతి గర్వం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అనంతరం పోలీస్ విధులలో ప్రాణాలను అర్పించిన వారి పేర్లు చదివి వారిని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు డి.ఎస్పీ.లు టి.సత్యనారాయణ, జి.వెంకటేశ్వర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# కురవి వీరభద్రస్వామికి 11 లక్షలతో వెండి సర్వభారణలు బహుకరణ

## –10 కేజీల వెండి అభరణాలు అందించిన బొల్లం కుటుంబం
## –రామాలయం నుండి ఊరేగింపుగా స్వామి వారి సర్వభరణాలు

**కురవి, అక్టోబర్ 21 (మనం న్యూస్):** కోరిన కోరికలు తీర్చే కొరివిరన్నగా, గిరిజన ఆరాధ్య దైవంగా, పంచభూతాలు అధిపతిగా, సంతాన ప్రదాతగా ప్రళయరుద్రుడుగా పేరుగాంచిన కొరివిలో కొలువై ఉన్న భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారికీ మహబూబాబాద్ వాస్తవ్యులు బొల్లం భరతలక్ష్మి యాకయ్యలింగం దంపతుల కుమారులు బొల్లం సరస్వతి నాగేశ్వర్ రావు, బొల్లం శ్రీలత శివకుమార్, బొల్లం లక్ష్మి రవీందర్(లేటు) దంపతులు స్వామివారికి భక్తితో సుమారు 10 కేజీల వెండి తో 11 లక్షల విలువతో సర్వభరణములను వెండి తో తయారు చేయించారు. మండల కేంద్రంలోని రామాలయం నుండి వీరభద్ర స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకవచ్చి ప్రత్యేక అభిషేకం నిర్వహించి స్వామి వారికి అలకరించి ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రావణపు సత్యనారాయణకు అందజేశారు. అనంతరం 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్య క్రమంలో బహుకరణ భక్తుల బంధువులు పొద్దుటూరి పద్మ ఉమామహేశ్వర రావు, కోదుమూరి నాగమణి వెంకటేశ్వర్లు, శ్రీరాం నాగజ్యోతి నవీన్ కుమార్, ఓం ప్రకాష్, శ్రీకాంత్ అర్చకులు ఆలయ సిబ్బంది ఉన్నారు.







# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## బతుకమ్మ ఉత్సవాల్లో కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో):** తెలంగాణ లో దశరా పండుగలా, దేశంలో పెద్ద పండుగ నవంబర్ 30 న జరగబోయే ఎన్నికల పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని, తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం లకారం బండ్ లోని ఎన్టీఆర్ పార్క్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు. ఎన్నికల భావనతో, ఎన్నికల్లో మహిళలు, ప్రజలకు అవగాహన కలిగేలా, గత 4 రోజులుగా నూతన కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు ఓటు హక్కు ప్రాముఖ్యత తెలిపేలా, ఓటు అందరూ వేసేలా, సి విజిల్ యాప్ పై అవగాహన, చైతన్యం కలిగేలా ముగ్గుల పోటీలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఐదోరోజు మహా బతుకమ్మ వేడుకలు లకారం ట్యాంక్ లోని ఎన్టీఆర్ పార్క్ లో పెద్ద ఎత్తున ఎన్నికల భావనతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని, ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ బతుకమ్మ, దశరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా 5 రోజులు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వాహించిన మహిళా అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ సతీమణి గౌతమి బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ విద్యాచందన, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, మెప్మా పిడి సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

(మొదటి పేజీ తరువాయి)



సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు సర్వేల పేరుతో ప్రజలను తప్పుడు సమాచారంతో తప్పు దోవ పట్టిస్తున్నారు అవన్నీ నమ్మకండి. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం సంపూర్ణ మెజార్టీ వస్తుంది 80 సీట్లకు తగ్గకుండా గెలుస్తాం. మళ్లీ కెసిఆర్ సీఎం అవుతున్నారు రాసి పెట్టుకోండి అంటూ మంత్రి చెప్పారు. ఇంత ప్రజా రంజక పాలన గతంలో ఎన్నడూ లేదు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసిన ఘనత సీఎం కెసిఆర్ ది అన్నారు. అక్కడక్కడ అసంతృప్తి ఉన్న మాట నిజమే! ఒక్క రోజులోనే అన్ని సమస్యలు తీరవు. అందర్నీ సంతృప్తి పరచడం ఏ ఒక్కరి నుంచి కాదు. అయినా, సీఎం కెసిఆర్ లాగా గతంలో ఎవరూ పరిపాలన చేయలేదు. కచ్చితంగా ప్రజలు బి అర్ ఎస్ వైపే ఉన్నారు అని అన్నారు.

**కాంగ్రెస్ వస్తే మళ్లీ అష్ట కష్టాలు**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కష్టాలు తప్పవని పాత రోజులు వచ్చి ప్రజలు హరి గోస పడతారని మంత్రి తెలిపారు. కరెంటు కోతలు, ఆకలి చావులు, రైతుల కష్టాలు, ప్రజల ఇబ్బందులు, ఇవన్నీ మళ్లీ మనం చూడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ మొదటి జాబితాలు చూస్తే ప్రజలు తిరస్కరించిన, టిఆర్ఎస్ పార్టీ వదిలేసిన వాళ్లకే వాళ్ల టికెట్లు ఇచ్చిన సంగతిని మంత్రి గుర్తు చేశారు. అలాంటి వాళ్లను ప్రజలు పట్టించుకోరని వాళ్ళు గెలిచేది లేదు చేసేది లేదు అని మంత్రి అన్నారు.

**పాలకుర్తి లో నాదే హవా!**

పాలకుర్తి నియోజకవర్గం లో తన గెలుపు ఖాయమని పైగా గతంలో వచ్చిన 50 వేల పైచిలుకు మెజారిటీని మించి ఈసారి మెజార్టీ వస్తుందని మంత్రి అన్నారు. రాజకీయ నేత గానే కాదు, ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించాను. అనేక కార్యక్రమాలు చేపట్టాను. ఉచిత ఉపాధి శిక్షణ కుట్టు శిక్షణ కుట్టు మిషన్ల పంపిణీ డ్రైవింగ్ లైసెన్స్ జారీ ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సులు వాటర్ బాటిల్స్ వంటి వెన్ను పంపిణీ చేశామని మంత్రి అన్నారు. తల్లి దండ్రులకు శోకం మిగల్చవద్దనే.. ఉచిత డ్రైవింగ్ లైసెన్సు లు ఇప్పిస్తున్నామని, తన కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన కోట్లాది రూపాయల విరాళాల ద్వారా ఇదంతా చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తాను చేసిన సేవలను గుర్తించి, తనను ఆశీర్వదించాలని మంత్రి విన్న వించారు.ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ సంబంధించిన యజమానులు, పలువురు వాహనదారులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పలువురు ప్రజలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమానులు అనేకమంది పాల్గొన్నారు. అంతకుముందు పాలకుర్తి లో, తొర్రూరు లలో నిర్వహించిన వాహనాల ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్స్ వాహనదారులు మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించి ర్యాలీ తీశారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండి ఒక సైనికుని లాగా పని చేయాలన్నారు.

**పోలేపల్లి గ్రామంలో..**

తొర్రూరు మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గ మత ఆలయంలో ప్రత్యేక నిర్వహించి అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలందరూ నడుంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షుడు ముత్తినేని సోమేశ్వరరావు,మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బ్లాక్ అద్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకుడు పయ్యావుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నార

